batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
5 సెప్టెంబర్ 2026
శనివారం

జాతీయ రహదారిపై
## ఆర్టీసీ బస్సు బోల్తా
ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం
కండక్టర్‌తో పాటు ప్రయాణికులకు గాయాలు



02

మద్దూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి
# సుడిగాలి పర్యటన
రెసిడెన్షియల్ పాఠశాల..
డిగ్రీ కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం



నారాయణ పేట, బతుకమ్మ:నారాయణపేట్ జిల్లా మద్దూరులో ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల కిందట ప్రజల అవసరాల కోసం సొంత డబ్బుతో కొనుగోలు చేసిన భూమిని ఆ తర్వాత ప్రభుత్వానికి అప్పగించగా, ఆ స్థలంలో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టారు.


02



# ఇందూర్‌కు అమాత్య పదవి యోగం కలిగేనా ?

- రేసులో మహేష్ కుమార్ గౌడ్, మధన్ మోహన్
- బీసీ కోటా రేసులో మహేష్ కుమార్ గౌడ్
- ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్న మధన్ మోహన్

నిజామాబాద్, బతుకమ్మ : గత రెండున్నర సంవత్సరాలుగా ఊరిస్తున్న మంత్రి పదవి యోగం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు దక్కుతుందా లేదా అన్న చర్చ మరోసారి మొదలైంది. ఇటీవల రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడంతో మరోసారి మంత్రివర్గ విస్తరణ వ్యవహారం చర్చకు దారితీసింది.

రాష్ట్రంలో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేసేందుకు అవకాశం ఉంది. రాష్ట్రంలో ఐదుగురు ఎమ్మెల్యేలున్న నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడం కారణంగా జిల్లా డెవలప్ మెంట్ మూలనపడింది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి దిగ్గజ నేతలు ఉన్న మంత్రి పదవి సమీకరణల కారణంగా దక్కలేదు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి పీసీసీ అధ్యక్షులు, ముగ్గురు ప్రభుత్వ సలహాదారులు ఉన్నప్పటికీ క్యాబినెట్ మంత్రి పదవి లేదన్న లోటు స్పష్టంగా కనబడుతుంది. పేరుకు ప్రభుత్వ సలహాదారులు అయినప్పటికీ వారి ప్రభావం జిల్లా పరిమితిని దాటకపోవడంతో డెవలప్ మెంట్ అన్నది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పటికే వెయ్యి రోజుల పాలనపై కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేస్తుండగా బీఆర్ఎస్ నిరసనలతో హోరెత్తిస్తుంది.రాష్ట్రంలో మంత్రి పదవుల రేసులో ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు మాజీ మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్, మిగితా.. 2లో



యూరియా యాప్‌ను
# రద్దు చేయాలి

- రైతులకు గతంలో విధంగా యూరియా సరఫరా చేయాలి
- ఇందల్వాయి పిఏసిఎస్ వద్ద రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన
- గన్నారం సోసైటి గోదాంకు తాళం వేసిన రైతులు

02

తలకాయ ఉన్నోడు
# ఇంటర్మీడియేట్ విద్య తీసేయాలని అనడు..!
సీఎం ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గు పడుతడు
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత


02

హైదరాబాద్, బతుకమ్మ : మెడకాయ మీద తలకాయ ఉన్నోడు ఎవరు కూడా ఇంటర్మీడియేట్ విద్య విధానం తీసేస్తామని అనుకోరని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇంటర్ విద్య విధానంపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడతాడని ఎద్దేవా చేశారు.



02

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు
కృష్ణుడి, గోపికల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు

ఇందూర్, బతుకమ్మ : జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషాధారణలతో అలరించారు. పలుచోట్ల యువకులు ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నగరంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీకృష్ణునికి ఇష్టమైన పిండిపదా ర్థాలను నైవేద్యంగా సమర్పించారు. తమ ఇళ్లలో చిన్నారులను కృష్ణుడిగా గోపికలుగా వేషధారణతో అలంకరించి మురిసిపోయారు. చిన్నారులు నృత్యం చేస్తూ ఉంటే సంతోషించారు.

# యూరియా యాప్‌ను రద్దు చేయాలి





ఇందల్వాయి ,బతుకమ్మ :రాష్ట్ర ప్రభుత్వం రైతులపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపిస్తూ రైతులు ఇందల్వాయి మండల కేంద్రంలోని సహకార సంఘం ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం గన్నారం గ్రామంలో సహకార సంఘం సొసైటీ గోదాంకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు, గన్నారం ముఖద్వారం వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సర్కార్ అందించిన విధంగానే యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులను చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రైతులకు ఎటువంటి షరతులు లేకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి, గన్నారం, చంద్రన్ పల్లీ గ్రామాలకు చెందిన రైతులు ఉన్నారు. రెండు నిమిషాలలో 9 బస్తాల యూరియాను యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్లైన్ బుకింగ్ ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గన్నారం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగారాం, వార్డు సభ్యులు గణేష్, రాజు, మహేష్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మద్దూర్ లో సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటన



జిల్లా పర్యటనలో భాగంగా ఇక్కడకు చేరుకున్న ముఖ్యమంత్రి పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి ప్రాంగణమంతా కలియతిరిగారు. స్థానికులందరితో మాట్లాడి వారి నుంచి విజ్ఞాపనలను తీసుకున్నారు. గతంలో భూమి కొనుగోలు చేసిన సందర్భంగా భూములిచ్చిన రైతులను గుర్తించి ముఖ్యమంత్రి వారితో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలనీ చెప్పారు. మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలేజీ డిజైన్లు, లేఅవుట్‌ను పరిశీలించి పలు మార్పులను సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు జరగాలని, కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని చెప్పారు. స్థానికులను పలకరిస్తూ, వారితో కరచాలనం చేశారు.



# జాతీయ రహదారి పై ఆర్టీసీ బస్సు బోల్తా



జుక్కల్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా లో 161వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బిచ్కుంద వైపు వెళ్తున్న హైదరాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జుక్కల్ మండలంలోని కౌలాస్ చౌరస్తాకు సమీపంలో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు బోల్తా పడగా డ్రైవర్ డి. ఆంజనేయులు సీటు కింద చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందారు. కండక్టర్‌కు తీవ్ర గాయాలు కాగా పలువురు ప్రయాణికులు గాయపడ్డారు స్థానికులు మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి ముందు సుమారు 200 మీటర్ల దూరం నుంచే బస్సు అదుపుతప్పి వంకరగా వెళ్తుండటంతో ప్రయాణికులు భయంతో కేకలు వేసినట్లు ప్రత్యక్షంగా చూసిన వారు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. బస్సును పైకి లేపి డ్రైవర్ ఆంజనేయులు మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రమాదంలో బస్సు బోల్తా పడటంతో పాటు ముందు రెండు టైర్లు విడిపోయాయి. ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.

**బిచ్కుంద ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

జుక్కల్ చౌరస్తాలో జరిగిన ఆర్టిసి బస్సు ప్రమాదం పై స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన విషయం తెలిసిన వెంటనే కామారెడ్డి జల్లా కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే హుటా హుటిన బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.. ఘటన జరిగిన సమయంలోలో మొత్తం 13మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా?మరో 12 మంది గాయపడ్డారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. బస్సు డ్రైవర్ మృతి తీవ్రంగా కలిచివేసింది క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**జుక్కల్ ఎక్స్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రవాణాశాఖ మంత్రి పొన్నం.**

జుక్కల్ ఎక్స్ రోడ్ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# ఇందూర్‌కు అమాత్య పదవి యోగం కలిగేనా?

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిర్యాల ప్రేమ్ సాగర్ రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ విజయశాంతి పేర్లు ప్రముఖంగా తెర మీదకు వచ్చాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పటికే రెండు పర్యాయాలు ఏఐసీసీ వద్ద మొరపెట్టుకున్నట్లు టాక్ ఉంది. మంత్రి వర్గంలో ఉన్న ఒకరిని తప్పించి ఆ స్థానంను ప్రసాద్ కుమార్ తో భర్తీ చేస్తారని స్పీకర్ స్థానంలో తొలగించిన మంత్రినే నియమిస్తారని జోరుగా టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంబంధిత మంత్రిపై వస్తున్న ఆరోపణలే అందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. మాజీ మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఉందని ధీమాతో ఉన్నారు. ఇటీవల కొండా సురేఖ రాజీనామా చేయడంతో బీసీ కోటాలో ఎమ్మెల్సీ,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కూడా మంత్రి పదవి రేసులో ముందు వరుసలో ఉన్నారు. అదే సమయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ తనకు ఏఐసిసి స్థాయిలో ఉన్న పరిచయాలతో అమాత్య పదవి కోసం జోరుగా లాబీయింగ్ చేస్తున్నారు. బీసీ కోటాలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో సీతక్క తర్వాత మహిళ మంత్రులు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న విజయశాంతి కూడా మంత్రి పదవి రేసులో తాను ఉన్నానని చెప్పకనే చెబుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఎప్పటి నుంచో అధిష్టానాన్ని కోరుతున్నారు. నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి అనేది ప్రస్తుత పరిస్థితుల్లో అనివార్యమైంది. ఉమ్మడి జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లు గ్రౌండ్ స్థాయిలో బలంగా ఉన్నాయి. ప్రతిపక్షాలకు సంబంధించి నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండడంతో కచ్చితంగా మంత్రి పదవి ఇచ్చి ఎన్నికల వరకు పెద్ద ఎత్తున నిధులను విడుదల చేయాలన్న డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి పదవి ఇస్తారని పార్టీలో చర్చ జరుగుతుంది. ఒకవేళ మంత్రి పదవి ఇస్తే పీసీసీని ఇతరులకు కేటాయిస్తారన్న చర్చ కూడా జరుగుతుంది. మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పోటీ పడుతున్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మధన్ మోహన్ గడిచిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరిజు వేసుకుని తనకు క్యాబినెట్ పదవి ఇవ్వాలని పార్టీ బలోపేతంతో పాటు ఉమ్మడి జిల్లా అభివృద్ధి చూసుకుంటానని చెబుతున్నట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఐదుగురు కాగా, ఒక ఎమ్మెల్సీ ఉండగా చట్టసభల్లో లేని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత కూడా తనకు మంత్రి పదవి ఇవ్వాలని అజారుద్దీన్ ఫార్ములాను అమలు చేయవచ్చని లాబీయింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవలనే మంత్రివర్గ విస్తరణపై సీఎంతో పాటు పీసీసీ ప్రకటన చేసిన నేపథ్యంలో త్వరలోనే విస్తరణ ఉంటుందని అందులోనే ఎవరు మంత్రులు అవతారనే తేటతెల్లం కానుంది.

# తలకాయ ఉన్నోడు ఇంటర్మీడియేట్ విద్య తీసేయాలని అనడు



తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో శుక్రవారం నిర్వహించిన సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్ జంగ్ సైరన్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలోనే మన ఇంటర్ విద్య నంబర్ వన్ గా ఉందన్నారు. అలాంటి ఇంటర్ బోర్డును తీసేయాలనుకోవడం అంటే కొరివితో తలగొక్కున్నట్టేనని చెప్పారు. ఇంటర్ విద్య విధానం తీసేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కీలకమైన నిర్ణయాలు తీసుకునే ముందు మేధావులు, సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ తో మాట్లాడాలని సూచించారు. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బెడిసి కొడుతుందని అన్నారు. మీటింగ్ లో సడన్ గా నిర్ణయం తీసుకొని ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియేట్ అడ్మిషన్లు ఉండవని సీఎం అంటారని, ఆ తర్వాత రెండు రోజులకే ఇంటర్ బోర్డు అడ్మిషన్ల ప్రక్రియను ప్రకటించిందని గుర్తు చేశారు. అంటే ముఖ్యమంత్రి మాటకు ఎంత విలువ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సీఎం పదవికి ఉన్న డిగ్నిటీని కాపాడాలని రేవంత్ రెడ్డికి సూచించారు. ఇంటర్మీడియేట్ విద్య పటిష్టంగా ఉండడంతోనే ప్రపంచంలోని ప్రఖ్యాత కంపెనీల్లో ఉన్న ఇంజనీర్లలో తెలుగువాళ్లే ఎక్కువ ఉన్నారని చెప్పారు. ఇంటర్మీడియేట్ విద్య ద్వారా ప్రయోజనం పొందిన వ్యక్తుల్లో తాను ఒకరినని కవిత చెప్పారు. ఇంటర్ విద్య ను కాపాడుకోవాల్సిన అవసరముందని, ఈ విషయంలో ఇంటర్ విద్య జేఏసీతో కలిసి పనిచేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఉచిత వైద్య??వైద్యం అందిచాలన్నది తమ సంకల్పమని చెప్పారు. రాష్ట్రానికి ఏటా వస్తున్న రూ.2 లక్షల కోట్ల ఆదాయంలో లక్ష కోట్లు విద్య,?వైద్యం కోసం కేటాయిస్తే ఇది సాధ్యమేనని చెప్పారు. పొలిటికల్ విల్ ఉంటే ప్రజలకు ఉచిత విద్య, వైద్యం కచ్చితంగా ఇవ్వవచ్చన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు కృష్ణుని ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులను కృష్ణుడు గోపికల వేషధారణతో అలంకరించారు. ఉట్టి కొట్టడం, శ్రీకృష్ణుడు గోపికల సందడి నెలకొంది. సాయంత్రం ఉయ్యాల సేవ ఏర్పాటు చేశారు. నగరంలోని మురళి కృష్ణ ఆలయం లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. మన పండుగలు సంస్కృతి సాంప్రదా యాలకు నిదర్శనమని పండుగల ప్రాధా న్యతద్వారా చిన్నారులు ఎన్నో విషయాలు తెలుసుకుంటారని పండితులు పేర్కొన్నారు. శ్రావణ మాసంలో వచ్చే శ్రీ కృష్ణాష్టమి రోజుభక్తులంతా ఉపవాసం ఉండి సాయంత్రం క్రీకృష్ణుని భక్తి శ్రద్ధలతో పూజించాలని అన్నారు. పండ్లు అటుకులు బిల్లం, వెన్న పెరుగు మీగడ స్వామివారికి నైవేద్యంగా సమర్పించామ న్నారు .అష్టోత్తర శతనామావళి పూజ పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉయ్యాల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు కీర్తనలు పాడుతూభక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు గోవులను సంరక్షించే వారు కాబట్టి గోపూజ విశిష్టమైనది అన్నారు.

బతుకమ్మ

5 సెప్టెంబర్ 2026 శనివారం

# సీఎం అభివృద్ధిని సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నారు

## నందిపేట్ లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



నందిపేట్, బతుకమ్మ : వెయ్యి రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే మరో ప్రక్క ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, అభివృద్ధిని సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకువెళున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నందిపేట్ మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డితో పాటు ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గతంలో పరిపాలించిన కేసీఆర్ పూర్తిగా అప్పుల ఊబిలోకి లాగటం జరిగిందన్నారు. డిసెంబర్ 2023లో రాష్ట్ర ప్రజలు కేసిఆర్ అవినీతికి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని ఆ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం?వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నాలుగు ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు కావడం జరిగిందని అందులో ఒకటి ఆర్మూర్ నియోజకవర్గంలోని అంకాపూర్ గ్రామంలో మంజూరు కావడం జరిగిందని తెలిపారు. బీజేపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించింది అని సంవత్సరానికి యువకులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను మోసం చేసిందన్నారు. నల్లధనాన్ని బయటకి తీసుకువచ్చి ప్రతి పేదవాని ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు వేయలేదు అని నగేష్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ ఎంపీగా గెలిచి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరవింద్ కేంద్రం నుండి నిజామాబాద్ పార్లమెంటుకు మాత్రం ఒక్క రూపాయి కూడా అభివృద్ధి కొరకు తీసుకురాలేదని విమర్శించారు.నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా ప్రకటించడంలో అరవింద్ విఫలమయ్యారని మాధవ్ నగర్ బ్రిడ్జి పనులు నత్తన నడుస్తున్న అరవింద్ పట్టించుకోవడం లేదని పార్లమెంట్ అభివృద్ధి కొరకు అరవింద్ కృషి చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ ఆయన కుటుంబం అవినీతి చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదని కుటుంబం మొత్తం రాష్ట్ర సంపదను అవినీతి రూపంలో దోచుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల అధ్యక్షులు దూడ వెంకటేష్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు లింగన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్ర మోహన్,డిసిసి ఉపాధ్యక్షులు వెలమ గోపి, వెంకట్రం రెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుంది..





## కాంగ్రెస్ శ్రేణుల 1000 రోజుల ప్రజాపాలన సంబరాలు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలకు మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ నిస్సార్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, తోట సంగయ్య, కర్క అశోక్, షేక్ ఖాదర్, ఇమ్రాన్, అక్కపల్లి నాగేందర్, రాణంపల్లి సర్పంచ్ కొండలవారి శంకర్, పట్టేపు రాములు, అనీల్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, పార్వతి ప్రవీణ్, సుదర్శన్ గౌడ్, షేక్ సుబాని, చింతల శ్రీను, జమీల్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాల కోసం జీవో 97ను రద్దు చేయాలి




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీవో 97ను వెంటనే రద్దు చేయాలని, ఐటిఐ విద్యార్థులతో పాలిటెక్నిక్ విద్యార్థులను విలీనం చేయవద్దని సామాజిక తెలంగాణ ఫ్రంట్ యునైటెడ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రామ్ చందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా విధానమని, పాలిటెక్నిక్ విద్యార్థులను ఐటిఐ విద్యార్థులతో విలీనం చేయడం వల్ల విద్యార్థుల విద్యా ప్రగతి, భవిష్యత్ అవకాశాలు, సాంకేతిక విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల పాలిటెక్నిక్ విద్యార్థులను ఐటిఐ విద్యార్థులతో విలీనం చేయకుండా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక విద్యా విధానాన్ని కొనసాగించాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విద్యార్థుల ప్రతినిధులతో, పాలిటెక్నిక్ అధ్యాపకులతో , సంబంధిత నిపుణులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యత కొనసాగించాలని, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థి సంఘాలతో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ ఫ్రంట్ యునైటెడ్ ఉపాధ్యక్షులు క్రాంతి, కిరణ్ రాథోడ్ తదితరులున్నారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఈ నెల 5,6.7వ తేదీలలో జాతీయ వికలాంగులకు వేదిక తెలంగాణ రాష్ట్ర శిక్షణ తరగతులను బోధన్ పట్టణంలో నిర్వహించటం జరుగుతుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయని, ఇచ్చిన హామీల అమలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఈ మూడు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులలో సమస్యలను , వారి హక్కులను చట్టాలను చర్చించడంతోపాటు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణలను నిర్ణయించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభ సభలో రాష్ట్ర నాయకు లతో పాటు జిల్లా నాయకులు హాజరవుతారని, జిల్లాలో వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయం వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గయిని రాములు, వేషాల గంగాధర్, నాయకులు చంటి, సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూసీఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఈ నెల 6న ఖమ్మంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ)రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కోటగల్లిలోని ఎన్.ఆర్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న ఖమ్మం జిల్లా కేంద్రంలో టియుసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కౌన్సిల్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ సంక్షోభం కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై ఉపన్యాసం ఉంటుందన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, పొందుతున్న అరకొర వేతనాలు, పరిష్కారాల కోసం భవిష్యత్ పోరాటాలను రూపొందిస్తామన్నారు. టియుసిఐ అనుబంధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు ఈ కౌన్సిల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా నాయకులు కిరణ్, నాయకుల లక్ష్మీకాంత్, శ్రావణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోకుల అష్టమి వేడుకలు



ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాలలో గోకుల అస్తమి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో గోకుల్ హాస్టల్ వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు, ఇందల్వాయి మండల కేంద్రంలోని నేషనల్ పబ్లిక్ పాఠశాలలో కరెస్పాండెంట్ సోమనాథ్ ఆధ్వర్యంలో గోకుల అష్ట వేడుకలను ఘనంగా నిర్వహించగా పాటశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రతిష్టించారు, అలాగే ఇందల్వాయి మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన వాగ్దేవి విశ్వవిద్యాలయంలో గోకుల్ హాస్టల్ వేడుకలను తేలు గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించగా రాధిక నాయకత్వం వహించారు, ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందించారు, ప్రభుత్వ పాఠశాలలకు సెలవు దినం కావడంతో ఆయా ప్రభుత్వ పాఠశాలలో శ్రీ గోకులాష్టమి వేడుకలను నిర్వహించారు, ప్రతి ఒక్కరు పుష్టుడు లాగా విజయవంతంగా పనిచేయాలన్నారు, కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ లోకని గంగామణి గంగారాం, డొంకల్ సర్పంచ్ రోహిత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తీర్మాన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్, గన్నారం సర్పంచ్ సుజాత శ్రీనివాస్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ మటన్ల సుజాత శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజ్యం రవికుమార్, ఎల్ఐసి గంగాధర్, మైపాల్ నాయక్, సంగీత దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బీబీపేటలో బిఆర్ఎస్ అధ్వర్యంలో వంటా వార్పు





బీబీపేట, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేం ద్రంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అధ్వ ర్యంలో వంటా వార్పు నిర్వహించారు. కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలన పై బిఆర్ఎస్ సమర బేరి లో భాగంగా వంట వార్పులో భాగంగా బీబీపేట నడి రోడ్డులో నిర్వహించారు. ఈ సంధర్బంగా గంపగోవర్ధన్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకోలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పాలనపై పట్టు లేక అంత కలహాలతో సతమత మౌతు ప్రజల చూపును మరల్చేందుకు కేసిఆర్ రాజీనామా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనను మళ్లీ రావాలని గుర్తు చేస్తున్నారని, అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడుతారని అన్నారు. ఈ నిరసనలె మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి ,స్వామి వారితో పాటు బీఆర్ఎస్ ఫార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది....

ఏర్గట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో

## కృష్ణాష్టమి, ఉట్టి కొట్టే కార్యక్రమం



బతుకమ్మ,ఏర్గట్ల;మండల కేంద్రంలో కృష్ణాష్టమి జన్మదిన సందర్భంగా ఏర్గట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టి కార్యక్రమంలో ఏర్గట్ల గ్రామానికి చెందిన శక్తి సేన ముదిరాజ్ యూత్ సభ్యులు పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలోని యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి పచ్చదనంతో నిండాలి




మోర్తాడ్ బతుకమ్మ:గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతో ప్రతి గ్రామం పచ్చదనంతో నిండిపోవాలని ధర్మోరా సర్పంచ్ కర్నాల మానస లక్ష్మన్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఉప సర్పంచ్ మిట్టపల్లి దేవేంధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను సంరక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న ఖమ్మం

### పోలీస్‌ల ఆపరేషన్‌లో బయటపడ్డ మ్యూల్ ఖాతాల వ్యవహారం

ఖమ్మం, బతుకమ్మ:ఖమ్మంలో సైబర్ మోసాల నివారణకు టీజీసీఎస్బీ, పోలీస్ శాఖ కలిసి ప్రత్యేక ఆపరేషన్ లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సైబర్ క్రైమ్స్ ఎస్పీ బి. సాయి పర్యవేక్షణలో, ఖమ్మం సీపీ సునీల్ దత్ సమన్వయంతో జరిగిన ఆపరేషన్ లో చైనా ఆపరేటర్ల టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా అనధికార ఆన్‌లైన్ గేమింగ్ లావాదేవీలకు మ్యూల్ ఖాతాలను వాడినట్లు గుర్తించారు. ఈ కేసుల్లో తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇప్పటివరకు మొత్తం 52 మంది నిందితులు అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 30 బ్యాంకుల శాఖల్లో 121 మ్యూల్ ఖాతాలు, 273 ఏటీఎం విత్ డ్రాల్స్ ఖాతాలను గుర్తించారు. గుర్తించిన ఖాతాల ద్వారా మొత్తం 7.84 కోట్ల లావాదేవీలు జరగగా..అందులో 6.23 కోట్లు అనుమానస్పద లావాదేవీలే అని తెలింది. ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా 11 బృందాలు, 40 మంది పోలీసులతో 8 పోలీస్ స్టేషన్లలో 25 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గతంలో ఫిబ్రవరిలో నిర్వహించిన ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0'లో 75 మ్యూల్ ఖాతాలు గుర్తించి, 25 మందిని అరెస్ట్ చేశారు... అరెస్టయిన నిందితుల్లో వ్యాపారులు, కూలీలు, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు 4 గురు బ్యాంక్ ఉద్యోగులు ఉన్నారు. కమీషన్ల కోసం ఎవరూ తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, ఓటీపీలను ఇతరులకు ఇవ్వరాదని పోలీస్ ల హెచ్చరిక జారీ చేశారు. సైబర్ నేరాలకు బ్యాంకింగ్ మార్గాలను దుర్వినియోగం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టీకరణ చేశారు. ఖమ్మం సైబర్ నేరాలకు కేంద్రంగా మారకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు ముమ్మరం చేసిన టీజీసీఎస్బీ అధికారులు తెలిపారు.



# నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంట-వార్పు





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ శుక్రవారం నగరంలోని ధర్నా చౌక్ లో వంట-వార్పు కార్యక్రమం, సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ నీతూ కిరణ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలకు నెలకు 2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్‌కు ప్రత్యామ్నాయంగా హామీలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు స్కూటీలు వంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుజిత్ సింగ్, సత్య ప్రకాష్, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డి, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ బారీ నిరసన ర్యాలీ





కామారెడ్డి, బతుకమ్మ:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధిపై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసును ఉప సంహరించుకోవాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావులు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధిపై బనాయించిన అక్రమ కేసులను నిరశిస్తు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్వర్యంలో శుక్రవారం బారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని నిజాం సాగర్ చౌరస్తా నుంచి మున్సిపాల్టి వరకు ర్యాలి జరిగింది. ఈ సంధర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావులు మాట్లాడుతూ... ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే పాల్గొన్న సభ ప్రాంగణంను శుద్ది చేయడాన్ని రాహుల్ గాంధి తప్పు పడితే అతనిపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. రాజ్యాంగం కలిపించిన అంటూరానితనం నిర్మూలన హక్కుల కోసం ప్రశ్నిస్తే రాహుల్ గాంధిపై కేసులు పెట్టడం అమానుషం అన్నారు. రాహుల్ గాంధిపై పెట్టిన కేసులు ఉప సంహరించుకునే వరకు నిరసనలు కొనసాగుతాయని అన్నరు. కేసిఆర్ ను ప్రతిపక్ష నేత పధవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లు అదికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో లేరని, వెయ్యి రోజులుగా ఫాంహౌజ్ కు పరిమితమైన కేసిఆర్ కు ప్రతిపక్ష హోదాలో కొనసాగే అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ భాస్కర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున్, గ్రంథలయ సంస్థ చైర్మెన్ చంద్రకాంత్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడేంట్ సందిప్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలగోన్నారు.

## గుత్ప అలీసాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలకు అనుమతి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో సంభాషించిన ఎమ్మెల్యే లు




నిజామాబాద్, బతుకమ్మ:నిజామాబాద్ జిల్లాలోని గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చొరవతో నిజాంసాగర్ నుంచి గుత్పా, అలీసాగర్ లిఫ్ట్‌లకు నీటిని విడుదల చేసేందుకు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రధానంగా వరి పంట సాగవుతుండగా, పంటలు కీలకమైన పొట్టదశలో ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుకు నిజాంసాగర్ నుంచే నీటిని విడుదల చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. అలీసాగర్, గుత్పా లిఫ్ట్‌లకు ప్రతి 10 రోజులకు ఒకసారి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పంటలకు అత్యంత కీలకమైన దశ కావడంతో తక్షణమే నీటి విడుదల చేపట్టాలని వారు మంత్రిని కోరారు. వారి విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలీసాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు 48 వేల ఎకరాలకు, గుత్పా ఆయకట్టు పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు కలిపి 83 వేల పైచిలుకు ఎకరాలకు ప్రయోజనం చేకూరేలా నీటిని విడుదల చేయనున్నారు. రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## తీగలు దొంగిలించిన విద్యుత్ దొంగలు సస్పెండ్

నిజామాబాద్, బతుకమ్మ :విద్యుత్ శాఖలో చర్చనియాంశమైన అల్యూమినియం తీగలు దొంగిలించిన లైన్ మెన్ రాజశేఖర్ రెడ్డి, ఏఎల్ఎం అరుణ్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఆర్మూర్ డివిజన్ లోని పెర్కిట్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు బాల్కొండ సెక్షన్ లో గల శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం చీకటి పడిన తర్వాత స్తంభానికి ఉన్న తీగల (వైర్లు)ను విప్పుతూ స్థానికులకు పట్టుబడ్డారు. తప్పు ఒప్పుకున్న ఇద్దరు ఉద్యోగులు మరునాడు (గురువారం) విప్పిన తీగలను కూలీల సహాయంతో సరిచేసారు. దీనిపై డివిజన్ అధికారులకు పిర్యాదు వెళ్ళడంతో విచారణ జరిపారు. ఉన్నత స్థాయి అధికారుల సూచన మేరకు దొంగతనానికి పాల్పడిన లైన్ మెన్, ఏఎల్ఎం లను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులను వారికి అందించినట్లు తెలిసింది.

## నిమ్స్ లో వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఎల్వోసీ అందజేత..



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నియోజకవర్గంలో పేదవారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన వారికి ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని వర్ని రోడ్ కు చెందిన సుధీర్ సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. అలాగే హైదరాబాదులోని బీ బీ నగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటు వచ్చాయన్నారు. పేదలు దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్నవారు, అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు.

# హామీలు ఇచ్చి మహిళలను నిండా ముంచిన రేవంత్ సర్కార్

### కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డు మోసపూరితం
### మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





మోర్తాడ్, బతుకమ్మ : ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చాక మహిళలు, వృద్ధులు,విద్యార్థులను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామగ్రామాన ప్రజలు నిలదీయాలని బాల్కొండ ఎమ్మెల్యే,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మోర్తాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన భారీ మహిళా సదస్సు, వంటావార్పు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరసనలో భాగంగా మహిళల తో వంటా వార్పు లో పాల్గొన్నారు. గత కాంగ్రెస్, టీడీపీ పాలనలో పింఛన్ల మంజూరు తీరు అత్యంత దయనీయంగా ఉండేదని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. గ్రామంలో ఎవరో ఒకరు మరణిస్తే తప్ప మరొకరికి పింఛన్ రాని దుస్థితి ఉండేదని, ఊరికి కేవలం 50 నుంచి 100 మందికి మాత్రమే నామమాత్రంగా రూ. 200 పింఛన్ ఇచ్చేవారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి, పింఛను మొత్తాన్ని రూ. 1,000కి, ఆపై రూ. 2,000కి పెంచి గౌరవ ప్రదమైన జీవనాన్ని అందించారని తెలిపారు. అంతేగాక, దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు మోర్తాడ్ గడ్డపై నుంచే మొట్టమొదటిసారిగా కేసీఆర్ పింఛను మంజూరు చేశారని గుర్తుచేశారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్ల భారాన్ని తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా రూ. 1,00,116 అందించడమే కాకుండా, తాగునీటి కోసం మహిళలు పడుతున్న గోసను తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటి ముంగిటకే నల్లా నీటిని తీసుకొచ్చారని వివరించారు. కేసీఆర్ చేసిన అప్పులతో కాళేశ్వరం, మిషన్ భగీరథ, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన స్వల్ప కాలంలోనే సుమారు రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఒక్క రోడ్డు గుంత పూడ్చలేదని, ఒక్క చెరువు తవ్వలేదని ఎద్దేవా చేశారు. ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ యువతను నమ్మించి,మూడేళ్లలో కేవలం 17 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యమిస్తూ అధికారులు ఏకపక్షంగా జాబితాలు రూపొందిస్తున్నారని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో మోర్తాడ్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రూపాయి లంచం లేకుండా పేదలకు తాళాలు అందజేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం కేటాయించే ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా ప్రజలందరి సమక్షంలో లక్కీ డ్రా ద్వారా మాత్రమే అర్హులైన పేదలకు అందించాలని, లేనిపక్షంలో ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళలు, నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

### హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..
### ప్రజలను మోసం చేస్తోంది.
### రైతు భరోసా, యూరియా
### అన్నింటిలోనూ ప్రభుత్వం విఫలం.
### ప్రజా హామీలు అమలు చేయాలి..
### రైతుల సమస్యలు పరిష్కరించాలి.
### మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.





బాన్సువాడ బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో కలిసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మోసాలే జరుగుతున్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలను అనేక హామీలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను సైతం మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులు రుణాలు తీసుకోవాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఉమ్మడి జిల్లాలో సుమారు 1.70 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. దీంతో రైతులు కొత్త రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతులకు పంట కొనుగోలు సమయంలో విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయని, రైతు భరోసా సకాలంలో అందడం లేదని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# సంస్కార భారతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఇందూర్, బతుకమ్మ : సంస్కార భారతి ఇందూరు వారి ఆధ్వర్యంలో సాహితీ కళావేదిక సాహితీ విద్యానికేతన్ బోర్గాం లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం బాలగోకులం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్ని కృష్ణులుగా, గోపికలుగా తమ వేషధారణతో అలరించారు. ఉత్తమ వేషధారణ ధరించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. చివరగా ఉట్టిగొట్టే కార్యక్రమాన్నికూడా సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి ప్రాంత కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాతృశ్రీ కన్వీనర్ వార లక్ష్మి, ఉపాధ్యక్షులు బున్ని మల్లేష్, కార్యదర్శి సాయి రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ప్రచార కార్యదర్శి బెజుగం శ్రీకాంత్ పాల్గొన్నారు.



## సకాలంలో స్పందనతో..
# ఒక కుటుంబానికి భరోసా
### చనిపోతానని బయలు దేరిన వ్యక్తిని
### ముగ్గురు పిల్లలను కాపాడిన పోలీసులు

కామారెడ్డి, బతుకమ్మ:అర్ధరాత్రి భార్యతో గొడవ అనంతరం ముగ్గురు పిల్లలను తీసుకుని "చనిపోతాను" అంటూ టాటా ఏస్ వాహనంలో బయలుదేరిన వ్యక్తి గురించి కామారెడ్డి జిల్లాలో పోలీసులకు సమాచారం అందింది. లింగంపేట బ్లూకోట్స్ వెంటనే పిసిఆర్ కు సమాచారం అందించారు. పిసిఆర్ ద్వారా సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం చేరింది. సదా శివనగర్ ఎఎస్ఐ జగదీష్ వెంటనే అప్రమత్తమై గురువారం రాత్రి వాహనం కోసం గాలింపు చేపట్టారు. వాహనాన్ని గుర్తించి, వ్యక్తితో పాటు ముగ్గురు పిల్లలను సురక్షితంగా కాపాడారు. అనంతరం వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒక్క సమాచారం. పోలీసుల సమన్వయ స్పందన. నాలుగు ప్రాణాలకు రక్షణ కలిగించిందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు."ఎలాంటి సమస్య వచ్చినా ఆవేశంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దు అని కష్ట సమయంలో పోలీసులను సంప్రదించండి. మీ ప్రాణం మాత్రమే కాదు, మీపై ఆధారపడిన కుటుంబం భవిష్యత్తు కూడా ఎంతో విలువైనది. ప్రజల భద్రతే పోలీసుల తొలి బాధ్యత." అని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమాచారాన్ని పోలీసులు బాధ్యతగా తీసుకుంటారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించండి అని జిల్లా ఎస్పీ సూచించారు.




## వినాయక చవితి ఉత్సవాలను
# శాంతియుతంగా నిర్వహించాలి.
### పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.
### బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి.



బాన్సువాడ బతుకమ్మ : వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి సూచించారు. వినాయక చవితి నేపథ్యంలో బాన్సువాడ పట్టణం, మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల నిర్వాహకులు, వివిధ మతాల పెద్దలు, పుర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులతో డిఎస్పి కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ మండపాల ఏర్పాటు, వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనుమతులు లేకుండా మండపాలను ఏర్పాటు చేయరాదని, నిర్ణీత సమయాలను పాటిస్తూ ధ్వని కాలుష్య నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.ఉత్సవాల సందర్భంగా ప్రజలు శాంతి, సామరస్యాలను కాపాడుతూ పోలీసులకు సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో అవాస్తవాలు, రెచ్చగొట్టే సమాచారాన్ని ప్రచారం చేయవద్దని, వదంతులను నమ్మవద్దని సూచించారు. ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు.యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సమస్యాత్మక పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, ఐకమత్యంతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించి బాన్సువాడ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని పోలీస్ శాఖ కోరింది. సమావేశంలో పాల్గొన్న వివిధ కమ్యూనిటీల పెద్దలు, వినాయక మండపాల నిర్వాహకులు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి



నందిపేట్ బతుకమ్మ.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,ఆదేశాల మేరకు సి ఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో నందిపేట్ మండలకేంద్రం లోని పలు గ్రామాల యువత కు గణేష్ ఉత్సవాల నిర్వహణ , భద్రతా ఏర్పాట్లు , శాంతిభద్రతలు , ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు అవగాహన సాదస్సు నిర్వహించరు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయసంఘటనలకుతావులేకుండ సోదరభావంతోశాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని వారికీ సూచించారు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని , ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు , పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు , అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ , పార్కింగ్ , జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలకు పర్మిషన్ లేదు అని, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులు , సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కూడా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు , సమయాలను పాటించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు , వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు , వదంతులను నమ్మవద్దని , ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని , గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా , సురక్షితంగా , విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు , గణేష్ మండపాల నిర్వాహకులు , ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని , శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.



## మోపాల్ మండల ఎంఆర్‌పిఎస్ మండలం కమిటీ ఎన్నిక



మోపాల్, బతుకమ్మ :నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని మోపాల్ మండల కేంద్రంలో ఎంఆర్పి ఎస్, ఎం ఎస్ పి మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జి రొడ్డ ప్రవీణ్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ హాజరు అయ్యారు. విశిష్ట అతిథులుగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జిలు గంధమల్ల నాగభూషణ్ మాదిగ, చెవురి శ్యాం మాదిగ పాల్గొన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మోపాల్ ఎంఆర్ పి ఎస్ మండల కమిటీని ముఖ్య అతిథి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. మోపాల్ మండల కమిటి అధ్యక్షులు గా ఎర్రోళ్ల గోపి మా దిగ,అధికార ప్రతినిధి గా ఎర్రోళ్ల కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు గా గంజాయి మహేష్ మాదిగ,ఉపాధ్యక్షులు గా తెడ్డు అరవింద్ మాది గ,ప్రధాన కార్యదర్శి గా చిన్నోళ్ల సుధాకర్ మాదిగ,కోశాధికారి గా టెంకు బాలు మాదిగ, కార్యదర్శి లు గా కదూరు సాయిలు మాదిగ, మొండెడ్ల రాజేందర్ మాదిగ, డప్పు రాజు మాదిగ లను ఎన్నుకున్నారు.





## రామన్నపేట్‌లో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి

### ఇస్కాన్ భక్తుల ఆధ్వర్యంలో బలరామ కృష్ణుల భారీ ర్యాలీ



వేల్పూర్, బతుకమ్మ :హరే కృష్ణ సత్సంగ్ గీతా ప్రచార కేంద్రం, ఇస్కాన్ భక్తుల ఆధ్వర్యంలో మండలంలోని రామన్నపేట్ గ్రామంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురు సుందరరూప దాస ప్రభుజీ సారత్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5.30 లకు ప్రత్యేక పూజలను ప్రారంభించి హారతినిచ్చారు. ఉదయం 10 గంటలకు గో పూజ, అనంతరం కృష్ణబాలరాముల శోభయాత్రను నిర్వహించారు. ప్రత్యేక రథంలో శ్రీకృష్ణబాలరాముల చిత్రపటాన్ని ఉంచి గ్రామంలోని పలు వీధుల్లో హరినామా సంకీర్తనతో ఊరేగింపు నిర్వహించి శ్రీ కోదండ రామాలయం వరకు నిర్వహించారు. తదనంతరం పంచాంగవ్య మహాభిషేకం, ఉంజల సేవ నిర్వహించి స్వామీవారికి చొప్పన్ భోగ్ 56 రకాల మహా నైవేద్యాన్ని నివేదించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రవచనం చేస్తూ నేడు శనివారం నందోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సుందర రూపా ప్రభుజీ తెలిపారు. అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి పులివెందుల, కామారెడ్డి, మెట్టుపల్లి, భీమ్‌గల్,పిప్రి, జగిర్యాల, సుంకేట్, మోతె, మోర్తాడ్, వేల్పూర్ గ్రామాలకు చెందిన భక్తులు రామన్నపేట్ భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో కార్మికుల పొట్టకొడితే చూస్తూ ఊరుకోం..!

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత




హైదరాబాద్, బతుకమ్మ :మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి చెత్త పనులు మానుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం రాంకీ సంస్థకు చెత్త సేకరణ బాధ్యతలు అప్పగిస్తోందని, ప్రాపర్టీ ట్యాక్స్ లో కలిపి చెత్త పైసలు వసూలు చేస్తే తమ ఉపాధి దెబ్బతింటుందని కార్మికులు వివరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ?రాంకీ సంస్థకు లాభం చేయడానికి స్వచ్ఛ ఆటో కార్మికుల పొట్టకొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పొందుతున్న వారిని రాంకీ సంస్థకు జీతగాళ్లుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. స్వయం ఉపాధి ద్వారా మంచి ఆదాయం పొందుతున్న వారికి నెలకు రూ.16 వేలు మాత్రమే జీతం ఇచ్చేలా రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. చెత్త పైసలపై ముఖ్యమంత్రి కన్నుపడిందని కవిత మండిపడ్డారు. హైదరాబాద్ లో 20 వేల ఆటోల ద్వారా 40 వేల మంది స్వచ్ఛ ఆటో కార్మికులు ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చెత్త సేకరిస్తున్న ఇంటి నుంచి నామమాత్రంగా ఛార్జ్ చేస్తూ ఒక్కో కుటుంబం నెలకు రూ.50 వేల వరకు సంపాందించుకుంటున్నారన్నారు. ప్రభుత్వంపై రూపాయి భారం వేయకుండా నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతూ ఉపాధి పొందుతున్న వారిపై ఆదాయంపై ముఖ్యమంత్రి కన్ను పడటం దారుణమన్నారు. రాంకీ సంస్థ కోసం ఇప్పుడు వారి ఉపాధికి ఎసరు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులకు అన్యాయం చేస్తామంటే తెలంగాణ రక్షణ సేన ఊరుకోదని కవిత హెచ్చరించారు. భయపడితే,బెదిరిస్తే బెదిపోవద్దని కార్మికులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కార్మికులకు అన్యాయం జరగనివ్వనని హామీ ఇచ్చారు. రాంకీకి కాంట్రాక్టు ఇచ్చే ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే సీఎం ఇంటి ముందు వెయ్యి ఆటోల చెత్త పోస్తామని హెచ్చరించారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పొందుతున్న స్వచ్ఛ ఆటో కార్మికులు సైనికులతో సమానమని కవిత అన్నారు. దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు ఎంత గౌరవమిస్తామో నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు అంతే గౌరవమివ్వాలని సూచించారు. స్వచ్ఛ ఆటో కార్మికులకు ప్రభుత్వం రూ.20లక్షల ఇన్సూరెన్స్ చేయాలన్నారు. రాంకీ సంస్థ నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ అంశంపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్వచ్ఛ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## కూరగాయలను తినలేకపోతున్నారా.. ఈ మార్గాలను ప్రయత్నించండి..

కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వింటూ ఉంటారు. అయితే కూరగాయలను నేరుగా తినడం ఇష్టం లేని వారు చాలామందే ఉంటారు. అలాంటి వారు తమ రోజువారీ ఆహారంలో కూరగాయలను సులభంగా చేర్చుకునేందుకు కొన్ని ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కూరగాయలను బలవంతంగా తినకుండా, నచ్చిన రుచులు, రూపాల్లో ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా వాటిని ఎక్కువగా తీసుకునే అవకాశం ఉంటుంది. రోజుకు తొమ్మిది కప్పుల కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి ఉపయోగపడుతుందని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. కూరగాయలను నేరుగా తినడం కష్టంగా అనిపిస్తే వాటితో జ్యూస్ తయారు చేసుకుని తీసుకోవచ్చు. ఉదాహరణకు టమాటా, క్యారెట్, బీట్‌రూట్‌తో తయారు చేసే జ్యూస్ రుచిగా ఉండటంతో పాటు కూరగాయలను ఆహారంలో చేర్చుకునే సులభమైన మార్గంగా ఉపయోగపడుతుంది

**జ్యూస్ రూపంలో..**

పుదీనా, కొత్తిమీరతో తయారు చేసే జ్యూస్‌ను కూడా తీసుకోవచ్చు. రోజులో రెండు రకాల కూరగాయల జ్యూస్‌లు తీసుకోవడం ద్వారా గణనీయమైన మొత్తంలో కూరగాయలను ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే జ్యూస్ రూపంలో తీసుకోవడం వల్ల కూరగాయలు తినడం పూర్తిగా భర్తీ చేయకూడదని గుర్తుంచుకోవాలి. కూరగాయలను నేరుగా తినడం ఇష్టం లేని వారిలో చాలామందికి సలాడ్లు మాత్రం నచ్చుతాయి. అలాంటి వారు బొప్పాయి సలాడ్, ఆకుకూరల సలాడ్, దానిమ్మ-కీరదోస సలాడ్ వంటి వాటిని ప్రయత్నించవచ్చు. ఇలా సలాడ్ల రూపంలో కూడా రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఇతర పోషక పదార్థాలను సులభంగా చేర్చుకోవచ్చు. సలాడ్లలో కూరగాయలను సహజ రూపంలో తీసుకోవడం వల్ల వాటిలోని పీచు పదార్థాన్ని పొందవచ్చు.



అలాగే కూరగాయలలో ఉండే సహజమైన క్రంచ్, తాజాదనం సలాడ్లను మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. కూరగాయలను వండుకుని తినడం ఇష్టం లేని వారికి సలాడ్లు మరో మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది..